Regd No. B/BL 18

ప్రతి వెల 40 పైసలు

శుక్రవారం 25-4-75

ప్రొగ్రెసివ్ ఫిల్మ్ అసోసియేషన్
నెల్లూరు
మే 4 తేది మధ్యాహ్నం 11-45 గం.
—విజయమహల్ లో—
బాసు ఛటర్జీ
'సారా ఆకాష్'' (హిందీ)
ప్రదర్శిస్తుంది.
—సభ్యులుగా చేరండి—

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు గారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 17

What is new for
Tomorrow is at
Modern Stores
TO DAY
—Specialists in—
Terene Suitings
&
Shirtings

# రాజకీయ మార్పులకు, పునర్నిర్మాణాలకు అదను కాదనుకున్నాడు ముఖ్యమంత్రి!

( మా హైదరాబాదు విలేఖరి )

'అదివారి మాటలకు అర్థాలేవేరులే' అని ఎవ్వడో ఒక సినిమాకవి వ్రాసిన పాటను యీ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో పాడితే హర్షించేవారు తక్కువమంది అయినా దానిని కాస్తమార్చి 'నాయకుల మాటలకు అర్థాలే వేరంటే చాలామందికి సమ్మతంగా ఉంటుంది.

కాని యీ రెండుమాటలుకూడా పూర్తి సత్యాలుకావు; అట్లాగని అసత్యాలూకావు. వివేకంగలవారు, ఆశలున్నవారు వీటికి లోకంపోకడకు అనుగుణ్యమయినఅర్థాలు చెప్పుకొని పోతుంటారు, ఆనందం పొందుతుంటారు.

ఏంకయినా ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటనలుకూడా యీ కోణంనుండే పరిశీలించాలి. క్రిమినల్ కేసులలో సాధారణంగా అంగీకరించినవిషయాలకంటే, విభేదించిన విషయాలే ప్రాధాన్యతకు వస్తాయి. ఢిల్లీనుండివచ్చిన ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకూడా అట్లాగేవుంది. మరి ఆయన కూడా రాజకీయ నాయకుడేకదా!

పత్రికాగోష్టిలో మూడు విషయాలు ఆయన ప్రస్తావించారు. అవి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పునర్నిర్మాణం, కొందరు మంత్రులకు ఉద్వాసనచెప్పడం, కొందరు కొత్తమంత్రులనువేసుకోవడం. మూడింటిని కూడా ఆయన త్రోసిపుచ్చారు. ఆగోష్టిలో ప్రదేశ్ కాంగ్రెసునాయకుడు వీరమాచనేని వెంకటనారాయణకూడా వున్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభంకానున్న సమయమది. అసెంబ్లీ సమావేశాలు పూర్తయాయి. వీలయితే ప్రధాని ఇందిరను సభలకు తీసుకొనిరావాలనే ప్రయత్నంలో భాగం ఆ ఢిల్లీ సందర్శనం. గుజరాత్ లో ఎన్నికలు జరపాలని మాజీ కాంగ్రెసునాయకుడు మొరార్జీ దేశాయి హఠం వేసుకొని ఉపవాసంచేస్తున్న సమయంకావడంచేత, అగ్రనాయకులు ముఖ్యమంత్రి ఆహ్వానాలు పరిశీలించే పరిస్థితిలో లేరు. ఎందుకంటే, రాజకీయ కారణాలచేత చేస్తున్న దేశాయి ఉపవాసదీక్షను రాజకీయ స్థాయిలోనే పరిష్కరించాలిగదా! అయినా రాష్ట్రపతిని స్నాతకోపన్యాసానికి తీసుకొని వచ్చారు.

అసెంబ్లీ సమావేశాలు కొనసాగువచ్చే రోజుల్లో యీ మూడువిషయాలు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నవే. మంత్రులలో కొందరు ఏనాడు తాముకూర్చున్నకుర్చీలు పోతాయోననే భయంలోనే వున్నారు. గాంధీభవనంలోకూడా మినమేషాలు లెక్కిస్తున్నవారు కొందరున్నారు. మంత్రిపదవులను అలంకరించడానికి ఉబలాటపడేవారు శకునాలు పరీక్షించుకుంటున్నారు.

ఢిల్లీవెళ్ళిన ముఖ్యమంత్రి నలుగురు పెద్దలను కలుసుకొని తిరిగివచ్చారు. తెలుగుమహాసభలకు రావల్సిన కేంద్ర మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి దేశాయి నిరాహారదీక్షఫలితంగా ఏర్పడిన పరిస్థితులను సమీక్షిస్తూ, ప్రధానికి సహాయకారిగా ఢిల్లీలో వుండాలిగనుక, గైరుహాజరు అయ్యారు. మరి ఢిల్లీలో ఏమయిందోగాని ముఖ్యమంత్రి తిరిగివచ్చి సర్వం మాయ అన్నారు. కాని మరీ అంత నిష్కర్షగా చెప్పలేదు.

ఎలాగు దేశవ్యాప్తంగా లోకసభ ఎన్నికలవ్యూహంలో ఒకభాగం ప్రదేశ్ కాంగ్రె

—కొరవ 12 వ పేజీలో


ఈ పెండ్లిండ్ల
సీజన్లో
ప్రెజెంటేషన్లు

పెళ్లికుమారుడికిగానీ
పెళ్లికూతురికిగానీ
ప్రెజెంటేషన్లకు

మా నావెల్టీ కౌంటర్లో
ముచ్చటగొలిపే
పోలెడన్ని కొత్తకొత్త
వస్తువులున్నాయి.

—పినాకిని కుటుంబం

SHAW WALLACE, USHA, JYOTHI, EVEREST




ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

షా వాలెస్ కంపెనీ వారి

డీజల్ ఆయిల్ ఇంజన్లు 6 H. P. to 16 H. P, మోనోబ్లాకు మోటార్లు

ఉషా కంపెనీవారి హైస్పీడు డీజలుఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటార్లు

జ్యోతి కంపెనీవారి మోనోబ్లాకు మోటార్లు

రాజకోట 'ఎవరెస్టు' ఇంజన్లు

మరియు వాపిన్ ఇండియావారి పి. వి. సి. పైపులు, జి. ఐ. పైపులు, ఫిట్టింగులు, పంపులు, పవరుకెపాసిటర్లు కిల్ బర్న్ స్టార్టర్లు, సరసమైన ధరలకు మావద్ద దొరకును.

తయారీ లోపమునకు కంపెనీవారి తరపున మేము జవాబుదారిగా ఉండగలవారము.

ఎ. రాజయ్య ఇంజినీరింగు కంపెని

A. RAJAIAH ENGINEERING COMPANY,

SUBEDARPET ROAD — NELLORE

Phone: 1104

